# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 517 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.16 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జీలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875


## హైద్రాబాద్,ప్రజా భవన్

స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసి ల ఆరాధ్య దైవం బిర్సా ముండా జయంతి బి సందర్భంగా ప్రజా భవన్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15

దేశ స్వాతంత్ర ఉద్యమంలో, ఆదివాసుల స్వేచ్ఛ పోరాటం లో బిర్సా ముండా సేవలను గుర్తు చేసుకున్న మంత్రి సీతక్క

## సీఐఐ సదస్సు వేదికగా ఏపీకి పెట్టుబడుల పంట రేమాండ్ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

సీఐఐ సదస్సు రెండో రోజు పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ
రూ.1201 కోట్ల రేమాండ్ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన
అనంతపురం జిల్లాలో మూడు యూనిట్లు ఏర్పాటు చేయనున్న రేమాండ్
ఈ ప్రాజెక్టులతో 6,500 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు
ఎల్జీ కెమ్, ఇఫ్కో, జపాన్, న్యూజిలాండ్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

నవంబర్ 15 విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏపీకి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. సదస్సు రెండో రోజు సీఎం చంద్రబాబు.. ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ రేమాండ్ గ్రూప్‌కు చెందిన మూడు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రూ.1201 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా సుమారు 6,500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌తో పాటు రేమాండ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ మైనీ, కార్పొరేట్ డెవలప్‌మెంట్ హెడ్ జతిన్ ఖన్నా పాల్గొన్నారు. రేమాండ్ గ్రూప్.. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అప్పారెల్ పార్క్,



గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోదు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ సదస్సులో భాగంగా సీఎం చంద్రబాబు పలు దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఎల్జీ కెమ్, అట్మాస్పియర్ కోర్, ఇఫ్కో, కార్డెలియా క్రూయిజెస్, సుమిటోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ వంటి ప్రముఖ సంస్థల అధిపతులతో పాటు న్యూజిలాండ్, జపాన్, మెక్సికో దేశాల ప్రతినిధులతోనూ చర్చలు జరపనున్నారు. సీఎం సమక్షంలో శ్రీసిటీలోని పలు ప్రాజెక్టులతో పాటు మరిన్ని సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదరనున్నాయి.

## మినిస్టర్ కాదు ఎప్పటికీ మీ సీతక్కనే.



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15

ప్రతి మనిషి జీవితంలో బాల్యం రెండు సార్లు వస్తుంది.. అది పుట్టినప్పుడు, ముసలివాళ్లం అయినప్పుడు మీరు చిన్నగా ఉన్నపుడు మీ తల్లితండ్రులు ఏ విధంగా ప్రేమ, ఆప్యాయతలు చూపిస్తారో మీ తల్లితండ్రులు ముసలివాళ్లు అయినా తరువాత అదే విధంగా వారి పట్ల ప్రేమ, ఆప్యాయతలు చూపిస్తూ జాగ్రత్తగా చూసుకోవాలి. పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు.

## విశాఖ : సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా రెండో రోజు కీలక సమావేశాలు.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 16

ఇవాళ జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో సమావేశాలు.లి ఇవాళ గూగుల్, శ్రీసిటీ, రేమండ్, ఇండోసోల్ వంటి ప్రాజెక్టుల శంకుస్థాపన. నేడు బహ్రెయిన్, న్యూజిల్యాండ్, జపాన్, కెనడా, మెక్సికో ప్రతినిధులతో సీఎం సమావేశం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, సస్టైనబుల్ సిటీస్, ఆంధ్రా టూరిజం విజన్ సెషన్‌లోనూ పాల్గొననున్న సీఎం చంద్రబాబు. మంత్రి లోకేష్ అధ్యక్షతన 'ఏఐ అండ్ ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్' అనే అంశంపై చర్చ. 'ఇన్వెస్టింగ్ ఫ్రమ్ అబ్రాడ్ – ఎన్ఆర్టీస్ ఫర్ వికసిత్ భారత్' పై నేడు సీఎం సమీక్ష.

## ఎన్ డి ఏ పై విశ్వాసం చూపిన ప్రజలకు ధన్యవాదాలు-మోదీ

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 15 బిహార్‌లో అతి గొప్ప విజయం సాధించాం-మోదీ

ప్రతిపక్షాల అబద్ధాలను ప్రజలు నమ్మలేదు-మోదీ

బిహార్ అభివృద్ధికే ప్రజలు పట్టంగట్టారు-మోదీ

బిహార్ ప్రజలు అన్ని రికార్డులు బద్ధలుగొట్టారు-మోదీ

బిహార్ విజయం జేపీ నారాయణ్‌కు అంకితం-మోదీ

కొందరు ఎం వై ఫార్ములాతో విజయం సాధించాలనుకున్నారు

కానీ మా ఎం వై ఫార్ములా అంటే మహిళలు, యూత్-మోదీ

నితీష్ నేతృత్వంలో అద్భుత విజయం సాధించాం

కార్యకర్తలందరికీ ధన్యవాదాలు-మోదీ




జమ్ము, ఒడిశాలో గెలిచిన బి జె పి.అభ్యర్థులకు అభినందనలు
ఈ విజయంతో ఈసీపై ప్రజలకు నమ్మకం పెరిగింది-మోదీ
ఇది ప్రజాస్వామ్య విజయం-ప్రధాని మోదీ
ఒకప్పుడు బిహార్‌లో అరాచక శక్తులుండేవి
ఈవీఎంలు లూటీ చేసేవారు..పోలింగ్ జరిగేది కాదు
ఇప్పుడు ప్రజలంతా స్వేచ్ఛగా ఓటు వేశారు-మోదీ
ఈసారి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది-మోదీ
ఎస్ ఐ ఆర్ కు బిహార్ ఓటర్లు మద్దతు ఇచ్చారు-మోదీ

## 12 మంది డిజిటల్ నిందితుల అరెస్టు



కడప జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 15

డిజిటల్ అరెస్టు పేరిట బెదిరించి డబ్బులు దోచుకుంటున్న 12 మంది సైబర్ ముఠా సభ్యులను పులివెందుల పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం కడపలో ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ విలేకరులకు నిందితుల వివరాలు వెల్లడించారు. 7 నెలల క్రితం నిందితులు వేంపల్లెకు చెందిన రిటైర్డ్ ఎంఈవో వీరారెడ్డికి వీడియోకాల్ చేసి ఆయన పేరుతో ఉన్న సిమ్‌ద్వారా మహిళల అక్రమ రవాణా జరుగుతోందంటూ ఢిల్లీలో కేసు నమోదుతో పాటు ఫేక్ సుప్రీంకోర్టు కాపీలు వాట్సప్ ద్వారా పంపించి డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించారు. ఈ అరెస్టును తాత్కాలికంగా వాయిదా వేసేందుకు డబ్బు చెల్లించాలని చెప్పడంతో వారి మాటలకు భయపడిన వీరారెడ్డి తన అకౌంటులోని డబ్బు పంపించారు. అలా దాదాపు ఏడు నెలల నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేశారు. చివరికి వీరారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో వీరారెడ్డి వద్ద డబ్బులు వసూలు చేసేందుకు నిందితులు వేంపల్లెకు వచ్చినట్టు సమాచారం రావడంతో 12 మంది అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను శుక్రవారం పులివెందుల డీఎస్పీ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు.

## హిందూపురంలో మూడు రోజుల పాటు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటన.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1 5

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న బాలకృష్ణ. రేపు సోమందేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న బాలకృష్ణ.

## ఉప ముఖ్యమంత్రి కలిసిన జానపద కళాకారుల సంఘం

హైదరాబాద్ నివాస్ న్యూస్


నవంబర్ 15 తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఉప ముఖ్యమంత్రి బట్టు విక్రమార్కను కలిసి కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని వృధా కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించి వారి చేతుల మీదుగా ఈనెల 30న కరీంనగర్ లో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘంరాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ చేశారు

హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టు విక్రమార్క ని కలిసిన ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర జానపద సకల వృత్తి కళాకారుల సంగం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉప ముఖ్యమంత్రి బట్టు విక్రమార్క కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈనెల 30న కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేసే పోస్టర్ వారి



చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో చాలామంది కళాకారులకు ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డు రాలేదు తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారులి

## పి ఎం కిసాన్ 21వ విడత విడుదల తేదీ ప్రకటించారు!




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15

ఈ నెల 19వ తేదీనే 2,000 డైరెక్ట్‌గా రైతుల అకౌంట్లోకి e-KYC చేయని రైతులకు డబ్బులు రాకపోవచ్చు వెంటనే స్టేటస్ చెక్ చేయండి!




## సీనియర్ సిటిజెన్ సభ్యుల కోసం నిర్వహించిన వాక్‌థాన్ కార్యక్రమం . ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా (లోకల్ బాడీస్) , మరియు జిల్లా సంక్షేమ అధికారి, అలాగే సీనియర్ సిటిజన్ సంఘ సభ్యులు....









నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 15 ఎ.ఎస్. రావు నగర్ సీనియర్ సిటిజన్ హాల్‌లో సీనియర్ సిటిజెన్ సభ్యుల కోసం నిర్వహించిన వాక్‌థాన్ కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా (లోకల్ బాడీస్) జిల్లా సంక్షేమ అధికారి, అలాగే సీనియర్ సిటిజన్ సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని ఆరంభిస్తూ అధికారులు మాట్లాడారు. సీనియర్ సిటిజెన్ సభ్యుల, ఆరోగ్యం, శారీరక దృఢత్వం, సామాజిక మానసిక శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. వయోవృద్ధుల జీవనస్థాయిని మెరుగుపర్చటంతోపాటు వారిలో ఉత్సాహాన్ని పెంపొందించడమే వాక్‌థాన్ లక్ష్యమని తెలిపారు.

తరువాత సీనియర్ సిటిజన్‌లతో కలిసి అధికారులు వాక్‌థాన్‌లో పాల్గొని వారిని ప్రోత్సహించారు. పెద్ద ఎత్తున సీనియర్ సిటిజెన్ సభ్యులు పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. చివరగా నిర్వాహకులు హాజరైన అతిథులు, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'జన్ జాతీయ గౌరవ్ దివస్' ఉత్సవం నిర్వహించడం జరిగినది...





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 15 ఆదివాసుల్లో కొత్త స్ఫూర్తిని నింపిన బిర్సా ముండా భారత స్వాతంత్ర్య పోరాటంలో తొలి ఆదివాసీ విప్లవ నాయకులలో ఒకరైన భగవాన్ బిర్సా ముండా 150 వ జన్మదినం సందర్భంగా తేది: 15-11-2025 శనివారం రోజున మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'జన్ జాతీయ గౌరవ్ దివస్' ఉత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిర్సా ముండా చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విజయేందర్ రెడ్డి పూల మాల వేసినారు. ఆదివాసుల్లో కొత్త స్ఫూర్తి ని నింపిన బిర్సా ముండా పోరాట స్ఫూర్తి ని కొనియాడుతూ, గిరిజనులు వారి వారసత్వాన్ని కాపాడుకుని భవిష్యత్తును శక్తివంతం చేసుకోవాలన్నారు. ఇందులో డి ఆర్ ఓ హరిప్రియ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పద్మజ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి వినోద్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవల అథారిటీ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో తేది: 15-11-2025న ఉదయం జిల్లా న్యాయస్థానాల భవన సముదాయం, కుషాయిగూడ లో ప్రత్యేక లోక్ అదాలత్ (ప్రజా న్యాయస్థానం) కార్యక్రమం...










నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 15 పరస్పర రాజీ తోనే ప్రత్యేక ప్రజా న్యాయస్థానం (లోక్ అదాలత్) లో కక్షి దారులకు సత్వర న్యాయం - హై కోర్ట్ న్యాయ సేవల కమిటీ చైర్మన్ : జస్టిస్ కె. లక్ష్మణ్ జిల్లా న్యాయ సేవల అథారిటీ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో తేది: 15-11-2025 శనివారం రోజున ఉదయం జిల్లా న్యాయస్థానాల భవన సముదాయం, కుషాయిగూడ లో ప్రత్యేక లోక్ అదాలత్ (ప్రజా న్యాయస్థానం) కార్యక్రమం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హై కోర్ట్ న్యాయ సేవల కమిటీ చైర్మన్ %ు% మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ జస్టిస్ కె. లక్ష్మణ్ హాజరయినారు. ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ 1977 నుండి అపరిష్కృతంగా వున్న కుటుంబ తగాదా కు సంబంధించిన కేసు లోక్ అదాలత్ తోనే పరిష్కారం అయ్యి నా చేతుల మీదుగా జడ్జిమెంట్ అవార్డు అందించడం సంతోషాన్నిచ్చింది అన్నారు. ప్రత్యేక ప్రజా న్యాయస్థానం (లోక్ అదాలత్) లో పరస్పర రాజీ తో కక్షి దారులకు సత్వర న్యాయం జరగడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. జ్యూడిషరీ విభాగంలో అధునాతన నవీకరణ లో భాగంగా వచ్చిన ఈ - కోర్ట్ లు, లైవ్ స్ట్రేమింగ్స్, 18 భాషల్లో తీర్పులను వెబ్ సైట్ లలో అప్లోడ్ చేయడం శుభపరిణామమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ఇరు వర్గాల వారు రాజీ కుదుర్చుకోవటం వలన ఖర్చు లేకుండా సమస్యకు పరిష్కారం తో ఉపశమనం పొందవచ్చని, లోక్ అదాలత్ ద్వారా కక్షి దారులు సమస్యలు నేరుగా చెప్పుకుని అర్ధవంతమైన, నిష్పక్షపాతమైన ఉచిత న్యాయ సేవలు త్వరితగతిన పొందవచ్చని, ఆర్థికంగా బలహీనంగా వున్నవర్గాలు ఇట్టి మెరుగైన సేవలు ఉపయోగించుకోవాలని తెలిపినారు. ఇందులో ప్రిన్సిపుల్ సెషన్ జడ్జ్ శ్రీదేవి, జడ్జిలు, డీసీపీ లు పద్మజారెడ్డి, సుధీర్ బాబులు, న్యాయవాదులు, కక్షిదారులు ఇతరులు పాల్గొన్నారు.....

## క్రియాశీల సభ్యత్వం కోసం వాలంటీర్ల ఎన్నిక.




నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మరియు సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభం కానున్న క్రియాశీల సభ్యత్వం కోసం క్రియా వాలంటీర్లు ఎన్నిక కోసం సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో మక్తల్ జనసేన పార్టీ నాయకులు మరియు నారాయణపేట నియోజకవర్గం నాయకులు పాల్గొనడం జరిగింది మరియు అదేవిధంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా మూడు నియోజకవర్గాలైన కొడంగల్ నియోజకవర్గం నారాయణపేట నియోజకవర్గం మరియు మక్తల్ నియోజకవర్గం నాయకులందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని ఆయన అన్నారు

# దాతృత్వం చాటుకున్న జాటోత్ మధు నాయక్

### తీర్థల గ్రామ అంగనవాడి కేంద్రంలో పిల్లలకు చాపలు దుప్పట్లు పంపిణీ







తీర్థల గ్రామంలోని అంగనవాడి కేంద్రంలో పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జాటోత్ మధు నాయక్ ఆధ్వర్యంలో అభినందనీయమైన సేవా కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు సౌకర్యంగా ఉండేందుకు కూర్చునేందుకు చాపలు,విశ్రాంతి కోసం దుప్పట్లు,అలాగే చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగనవాడి సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు మరియు స్థానిక గ్రామస్తులు జాటోత్ మధు నాయక్ సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది.







**హనుమకొండ జిల్లా నవంబర్15 న్యూస్**

ఎస్టి మోర్చా రాష్ట్ర మాలోతు నాను నాయక్ మాట్లాడుతూ, "బిర్సా ముండా ఆదివాసీ సమాజ హక్కుల కోసం పోరాడిన మహావీరుడు. ఆయన ఆశయాలు, ఆయన త్యాగస్ఫూర్తి మనందరికీ శాశ్వత ప్రేరణ. సమాజంలో చివరి వ్యక్తి అభివృద్ధి చెందే వరకూ బిర్సా ముండా ఆలోచనలు మనకు మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ,

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంద్ర మధు , జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు అరణ్య రెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు నాసం కరుణ , డివిజన్ అధ్యక్షులు ఆడేపు రాజు , ఉడుతల మురళి, జితేందర్ రఘుపతి కస్తూరి నవీన్ ఇతర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ పత్రికా దినోత్సవం మాజీ మంత్రి తనయుడు రాజంపేట టీడీపీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్

**నివాస్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం**

నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మోరల్ వాచ్ డాగ్ గా పనిచేయడం ప్రారంభించింది. పత్రికలు జర్నలిజం ప్రమాణాలను పాటించేలా శక్తిమంతుల ప్రభావానికి లోకాకుండా చూసేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేశారు మొదటి ప్రెస్ కమిషన్ సూచనల మేరకు 1956 లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారు. జర్నలిజంలో వృత్తిపరమైన ప్రమాణాలను కొనసాగించడానికి ప్రెస్ కౌన్సిల్ దోహదపడుతుంది ఫోర్త్ ఎస్టేట్ అని పిలువబడే పత్రికలు ప్రజాభిప్రాయాన్ని చెప్పడంలో సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో అధికారంలో ఉన్నవారిని జవాబుదారీగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి భావ ప్రకటన స్వేచ్ఛ భావ వ్యక్తీకరణ సూత్రాలను నిలబెట్టడానికి ఈ జాతీయ పత్రికా దినోత్సవం స్ఫూర్తిగా నిలుస్తుంది భారత మీడియా ల్యాండ్ స్కేప్ కొన్నేళ్లుగా సవాళ్లను ఎదుర్కొంటోంది మారుతున్న కాలానికి అనుగుణంగా తన స్థితిస్థాపకతను ప్రదర్శిస్తూ గణనీయంగా అభివృద్ధి చెందింది. ప్రింట్ జర్నలిజం యుగం నుంచి డిజిటల్ యుగం వరకు పత్రికలు నిరంతరం కొత్త సాంకేతికతలను అనుగుణంగా మార్చుకొని సమాచారం దేశంలోని ప్రతి మూలకు చేరేలా చేస్తున్నాయి ఏదేమైనా జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకోవడం వల్ల విధి నిర్వహణలో




పాత్రికేయులు ఎదుర్కొనే సవాళ్లు తెలుస్తాయి. అని మాజీ మంత్రి తనయుడు పసుపులేటి పవన్ కుమార్ పేర్కొన్నారు

## కైరోలో జరుగుతున్న ప్రపంచ షూటింగ్ చాంపియన్ షిప్‌లో కాంస్య పతకం సాధించిన హైదరాబాద్ అమ్మాయి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15**

ఈషాసింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మహిళల 25 మీటర్ల ర్యాపిడ్ పిస్టల్ విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారని అన్నారు. షూటింగ్‌లో పట్టుదలతో సాధన చేస్తున్న ఈషాసింగ్ ఎంతోమంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరింతగా రాణించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.


## తిరుమల శ్రీ వారినీ దర్శించుకున్నసుప్రీం కోర్టు సీజే ఐ




**తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 15**

తిరుమలకు సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ గవాయ్. శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సీజేఐ జస్టిస్ గవాయ్

## అజ్మీర మమత హేమ నాయక్ కుమార్తె అపర్ణ కావేరి అల్లుడు ఆంగోత్ శశి కుమార్ వివాహ వేడుకలలో హాజరైన బంధుమిత్రులు ముఖ్య నాయకులు






**భూపాలపల్లి జిల్లా నవంబర్ 15 న్యూస్**

భూపాలపల్లి జిల్లా బహుసింగ్ పల్లె లో అజ్మీర మమత హేమానాయక్ కుమార్తె( అపర్ణ) కావేరి అల్లుడు ఆంగోత్ శశి కుమార్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ , కేతావత్ మాధవి సందీప్ కుమార్, కమల, పోరిక సరోజన బలరాం నాయక్, కృష్ణవేణి విఠల్ కుమార్, జరుపుల విజయ ఉమా నాయక్, సుభద్ర రూపా నాయక్, రాజబాయి మోతిలాల్, రజిత రాము, జాటోత్ చిన్ని రాజు నాయక్, బన్నీ హెమ్ సింగ్, మమత రాజేష్, భగత్ సింగ్, అజ్మీర శ్రీను, అజ్మీర నాజమ్మ ఊజ నాయక్ , మోతిలాల్ , రజిత రాజన్న, ఆంగోత్ జగత్ సింగ్, అరుణ తులసి రామ్, డాక్టర్ శ్రీరామ్, జగ్ రామ్, గణేష్, సీతారాం, శ్రవణ్ కుమార్, గోపి, మాజీ జెడ్పిటిసి మీరాబాయి, రైస్ మిల్లర్ భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డి డీలర్ అసోసియేషన్ సంఘమిత్రులు మాజీ సర్పంచ్ మిత్రులు రాజకీయ నాయకులు బంధుమిత్రులు వివిధ కుల సంఘాల నాయకులు పెండ్లి వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడిగా పనగట్ల చక్రపాణి గౌడ్ నియామకం

### పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**


తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీ పనగట్ల చక్రపాణి గౌడ్, బుధవారం రోజు పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత బలోపేతం కోసం జిల్లా నాయకత్వం కీలకమని, చక్రపాణి గౌడ్ తమ అనుభవంతో పార్టీకి మరింత శక్తినిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయంగా పనిచేసి, బలమైన పరిపాలనా నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి లక్కాకుల సంజీవ, జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన చక్రపాణి గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్,

జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కాకుల సంజీవ, నాయకులు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, బి. లింగం యాదవ్, మచ్చ పాండు గౌడ్, జి. కృష్ణ కుమార్, కాసుల ఆంజనేయులు గౌడ్, పులిపాటి శ్రీనివాస్, ఆర్. నర్సింగ్ రావు, కె. సతీష్ కుమార్, బి. నాగరాజు, టి. కొటయ్య, జి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్, ఈసిఐఎల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

### ఘనంగా ఆటలు, పాట్‌లక్, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని గురువులు, విద్యార్థులు ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులను గురువులు ఆత్మీయంగా ఆహ్వానించడంతో వేడుకకు శుభారంభం లభించింది. చిన్నారుల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులు పాఠశాల నిండా పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. గురువుల మధ్య ప్రత్యేకంగా నిర్వహించిన పాట్‌లక్ కార్యక్రమం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంట్లో తయారు చేసిన వంటకాలను పరస్పరం పంచుకోవడంతో స్నేహభావం, ఆనందం మరింత పెరిగాయి. విద్యార్థుల కోసం వివిధ రకాల ఆటలు నిర్వహించగా, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వారి సందడి, నవ్వులు కార్యక్రమాన్ని మరింత రసవత్తరంగా మార్చాయి. అనంతరం విద్యార్థుల కోసం మూవీ టైమ్ ఏర్పాటు చేసి, పిల్లలు తమ స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపారు. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా గురువుల సాంస్కృతిక ప్రదర్శన నిలిచింది. పిల్లలను అలరించేందుకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఈ కార్యక్రమం వారికి మరపురాని అనుభూతిని అందించింది. కార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సరితా రెడ్డి, స్వతంత్ర భారత నిర్మాణంలో జవహర్‌లాల్ నెహ్రూ పాత్రను విద్యార్థులకు వివరించారు. బాలల హాస్యం, గురువుల ప్రేమ, పాఠశాల ఉత్సాహంతో నిండిన ఈ వేడుక విద్యార్థులకు చిరకాలం గుర్తుండిపోయే రోజుగా నిలిచింది.

## ఎన్టీఆర్ సర్కిల్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ. అభినందించిన యాజమాన్యం


**నివాస్ న్యూస్ ఖమ్మం**



ఖమ్మం: నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ నిర్వహించిన వందేమాతరం ఏ150 సంవత్సరాలు కార్యక్రమాలు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వ్యాసరచన, ఫ్యాన్సీ డ్రెస్,సాంస్కృతిక నృత్యాలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా,ఖమ్మం పరిధిలోని అనేక పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సర్కిల్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు కూడా పాల్గొని వ్యాసరచన మరియు సాంస్కృతిక నృత్యం విభాగాల్లో ప్రతిభ కనబరిచి బహుమతులను గెలుచుకున్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డిజిఎం చేతన్ మాధుర్, ప్రిన్సిపాల్ రావూరి నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే ప్రతిభను కొనసాగించాలని సూచించారు.

## తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు రాహుల్ అభినందనలు

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన రాహుల్ గాంధీ.



నివాస్ న్యూస్ ప్రతినిధి. ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తో సమావేశం అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్... జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో ఘన విజయం సాధించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని రాహుల్ గాంధీ అభినందించారు.. ఈ సందర్భంగా కొత్త గా ఎన్నికైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి కూడా ఉన్నారు.

## మక్తల్. లో ఘనంగా బీర్సా ముండా 150.వ జయంతి వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండల కేంద్రంలో. ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బీర్సా ముండా 150వ జయంతిని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల అర్పించి పూజలు చేసిన అనంతరం సెమినార్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ మాట్లాడుతూ.. బీర్సా ముండా జీవిత త్యాగాలు, “జల్ – జంగల్–జమీన్” తత్వం తో బ్రిటిష్ దమనకాండకు వ్యతిరేకంగా 25 ఏళ్లకే అమరుడైన ఆదివాసీ వీరుడని కొనియాడారు.

## జాతీయ పత్రికా దినోత్సవం మాజీ మంత్రి తనయుడు రాజంపేట టీడీపీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్



**నివాస్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం**

నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మోరల్ వాచ్ డాగ్ గా పనిచేయడం ప్రారంభించింది. పత్రికలు జర్నలిజం ప్రమాణాలను పాటించేలా శక్తిమంతుల ప్రభావానికి లోకాకుండా చూసేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేశారు మొదటి ప్రెస్ కమిషన్ సూచనల మేరకు 1956 లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారు. జర్నలిజంలో వృత్తిపరమైన ప్రమాణాలను కొనసాగించడానికి ప్రెస్ కౌన్సిల్ దోహదపడుతుంది ఫోర్త్ ఎస్టేట్ అని పిలువబడే పత్రికలు ప్రజాభిప్రాయాన్ని చెప్పడంలో సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో అధికారంలో ఉన్నవారిని జవాబుదారీగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి భావ ప్రకటన స్వేచ్ఛ భావ వ్యక్తీకరణ సూత్రాలను నిలబెట్టడానికి ఈ జాతీయ పత్రికా దినోత్సవం స్ఫూర్తిగా నిలుస్తుంది భారత మీడియా ల్యాండ్ స్కేప్ కొన్నేళ్లుగా సవాళ్లను ఎదుర్కొంటోంది మారుతున్న కాలానికి అనుగుణంగా తన స్థితిస్థాపకతను ప్రదర్శిస్తూ గణనీయంగా అభివృద్ధి చెందింది. ప్రింట్ జర్నలిజం యుగం నుంచి డిజిటల్ యుగం వరకు పత్రికలు నిరంతరం కొత్త సాంకేతికతలను అనుగుణంగా మార్చుకొని సమాచారం దేశంలోని ప్రతి మూలకు చేరేలా చేస్తున్నాయి ఏదేమైనా జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకోవడం వల్ల విధి నిర్వహణలో పాత్రికేయులు ఎదుర్కొనే సవాళ్లు తెలుస్తాయి. అని మాజీ మంత్రి తనయుడు పసుపులేటి పవన్ కుమార్ పేర్కొన్నారు

## వచ్చే ఏడాది మఖ్తల్ లోనే రాష్ట్ర స్థాయి అండర్ 14 క్రికెట్ ఎంపికలు.



**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో ప్రస్తుతం ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 ఎంపికలు. తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో.. మఖ్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో అండర్ 14 బాలుర క్రికెట్ స్కూల్ గేమ్స్ క్రీడాకారుల ఎంపికను జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, ఎంఈఓ అమిరుద్దీన్, లక్ష్మీనారాయణ ప్రారంభించగా..కట్టా సురేష్ గుప్తా, కోల్ల వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో... ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 బాలుర స్కూల్ క్రికెట్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక చేపడుతున్నామని, 80 మంది బాలురు హాజరు కాగా అందులో నుంచి ఉమ్మడి జిల్లా అండర్ 14 జట్టుకు 20 మందిని ఎంపిక చేస్తామని, పూర్తి పారదర్శకంగా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ప్రతిభకు పట్టం కట్టేలా ఎంపికలు ఉంటాయని అన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికలను సైతం మక్తల్ లో నిర్వహించాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించగా... అందుకు మూడు క్రీడా మైదానాలు అవసరమవుతాయని, ప్రస్తుత మఖ్తల్ లో అందుబాటులో లేనందున.. వచ్చే ఏడాది కచ్చితంగా మూడు క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకొచ్చి రాష్ట్రస్థాయి ఎంపికలను మక్తల్ పట్టణంలో నిర్వహించేలా చర్యలు చేపడతామని చెప్పామని డీవైఎస్ వో అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శాలంబిన్ ఉమర్, రహీం పటేల్, ఆదర్శ వెంకటేష్, వలీ, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జీవోలను గాలికి వదిలేసి డిప్యూటేషన్ ఇచ్చిన డిటిడిఓ వెంటనే సస్పెండ్ చేయాలి



**హనుమకొండ జిల్లా నవంబర్ 14 న్యూస్**

స్టేషన్ ఘనపూర్:– ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను, జీవోలకు విరుద్ధముగా యాదాద్రి జోన్ నుండి కాలేశ్వరం జోన్ కు, కాలేశ్వరం జోన్ నుండి యాదాద్రి జోన్ కు ఇళ్ల వద్ద ఉపాధ్యాయులను డిప్యూటేషన్ ఇచ్చి కూడా ఇవ్వనట్లుగా తప్పుడు సమాచారం ఇస్తున్నా హనుమకొండ, జనగాం జిల్లాల డిటిడిఓ పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఎల్ హెచ్ పిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈరోజు స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ బాలికల, బాలుర పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతపై హెచ్ఎం లను అడిగి తెలుసుకున్నామని, ఆశ్రమ పాఠశాల గేటు ముందు ఆందోళన నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగాం జిల్లాలోని గిరిజన పాఠశాలలో ఉపాధ్యాయులు పూర్తి స్తాయిలో ఉన్నారని తప్పుడు సమాచారం ఇచ్చి పాఠశాలలో పని చేస్తున్నా ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపిస్తున్నారని డిమాండ్ చేశారు. జనగాం జిల్లా నుండి హన్మకొండ, మహబూబబాద్ జిల్లాలకు పంపిస్తున్నది నిజము కదా అని అన్నారు. జనగాం జిల్లాలో ఉన్న స్టేషన్ ఘనపూర్, నర్మేట పాఠశాలలో పని చేస్తున్నా పీజీ హెచ్ఎం లను మరియు పీడి ని హన్మకొండ జిల్లాకు డిప్యూటేషన్ ఇచ్చింది నిజము కదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం జోన్ జులైవాడ బాలికల ఆశ్రమ పాఠశాల నుండి ఉపాధ్యాయురాలను యాదాద్రి జోన్ స్టేషన్ ఘనపూర్ కి ఎలా ఇచ్చారని తెలిపారు. ఆశ్రమ బాలికల పాఠశాలలో డిప్యూటేషన్ పై బలవంతంగా పంపి డిప్యూటీ వార్డెన్ గా ఇచ్చింది వాస్తవము కదా అని, స్టేషన్ ఘనపూర్ అక్కడ పనిచేస్తున్న ఎస్జీటీ లను ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్ పేరుతో ఇచ్చింది వాస్తవం కదా ? డిప్యూటేషన్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చింది నిజం కదా గిరిజన శాఖ అధికారులకు ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధము ఎలా డిప్యూటేషన్ ఇస్తారని హెచ్చరించారు. జనగాం జిల్లా ఉపాధ్యాయులను ఇష్టానుసారముగా ఇస్తున్నారని అన్నారు. జనగాం జిల్లాలోని గిరిజన పాఠశాలలో సబ్జెక్టు టీచర్స్ లేకుండా చేసి గిరిజన పిల్లల విద్యా బోధన కుంటుపడే విధంగా ఉందని అన్నారు. హనుమకొండ ,జనగాం జిల్లాల గిరిజన శాఖ అధికారులు పిఓ మేడం గారికి తప్పుడు సమాచారాన్ని ఇచ్చి హన్మకొండ జిల్లాలోని ఆరేపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధముగా డిప్యూటేషన్ ఇచ్చింది వాస్తవము కదా ,డిప్యూటేషన్ రద్దు చేయాలని ప్రభుత్వం డిటిడిఓ చేస్తున్నా వ్యవహారంపై గిరిజన శాఖ కమిషనర్, దృష్టికి పిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. రెగ్యులర్ ఉపాధ్యాయులను వారు కోరుకున్న చోట వారి ఇళ్ల దగ్గర ఉన్న పాఠశాలలో డిప్యూటేషన్ ఇచ్చింది నిజం కదా అని అన్నారు. జనగాం జిల్లాలోని గిరిజన పాఠశాలలు ఎటువైపు పోతుందని , కేవలం హనుమకొండ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు మాత్రమే బాగుండాలా అని ప్రశ్నించారు. జిల్లా గిరిజన శాఖ అధికారులపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం

# ట్రైబల్ జర్నలిస్టుల కొరకు టి డబ్ల్యు జె యు ఆవిర్భావం...




**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 14 ,**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ట్రైబల్ జర్నలిస్టుల కొరకు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటైనట్లు బాధ్యులు తెలిపారు. గురువారం సాయంత్రం హనుమకొండలోని ఓ ప్రైవేట్ రిసార్ట్లో జరిగిన ట్రైబల్ జర్నలిస్టుల సమావేశంలో యూనియన్ లోగోను, యూనియన్ పేరును ప్రకటించారు. ట్రైబల్ జర్నలిస్టులకు దక్కల్సిన హక్కులపై పోరాటానికి సిద్ధం కావాలని, అలాగే సంక్షేమ పథకాలలో ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చూపాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా ట్రైబల్ జర్నలిస్టులు కోర్ కమిటీని, పలు జిల్లాల ఇన్చార్జి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టి డబ్ల్యు జెయు కోర్ కమిటీ ముఖ్య ఇంచార్జు
టిడబ్ల్యూజేయు జోనల్ వారీగా జిల్లాల ఇన్చార్జిల పేర్లు:
ఈ సందర్భంగా కోర్ కమిటీని నియామకం
బాదావత్ బాలాజీ నాయక్ ప్రతిపాదన మేరకు

1. లావుడియా రాము నాయక్.. హైదరాబాద్ అండ్ అదిలాబాద్
2. తేజావత్ భీముడు నాయక్.. హైదరాబాద్
3. తేజావత్ రవి నాయక్.. మహబూబాబాద్
4. ధీరావత్ శ్రీనివాస్ నాయక్.. నల్గొండ
5. గుగులోత్ కిషన్ నాయక్.. వరంగల్
6. లావుడియా రాజు నాయక్.. భూపాలపల్లి
7. తేజావత్ ఫని నాయక్.. ములుగు
8. గుగులోతు హుస్సేన్ నాయక్.. హనుమకొండ
9. గుగులోతు కళ్యాణి.. వరంగల్
10. భూక్య మంగీలాల్ నాయక్.. మహబూబాబాద్ రూరల్
11. బానోత్ రామన్న నాయక్.. హైదరాబాద్
12. బాదావత్ బాలాజీ నాయక్.. వరంగల్
13. నునావత్ రవీందర్ నాయక్.. కరీంనగర్
14. ఇస్లావత్ నరేష్ నాయక్.. ఖమ్మం
15. లాకావత్ సురేష్ నాయక్.. నల్గొండ
16. చందు.. ఖమ్మం
17. గుగులోతు దేవోజీ నాయక్, జనగామ.
18. రాష్ట్ర మహిళా జర్నలిస్టు ల ఇన్చార్జిగా కళ్యాణి , జిల్లాలకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల విజయ సంబరాలు -కే జె ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి



**బొల్లారం: నవంబర్ 15 ( నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ (జనతాదళ్ (యునైటెడ్) – బీజేపీ కూటమి) ఘన విజయం సాధించిన సందర్భంగా బొల్లారంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కే జె ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్ని తాకాయి! బీజేపీ కార్యకర్తలు, నాయకులు స్వీట్లు పంచుకుంటూ, పండ్లను పంపిణీ చేస్తూ తమ సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఘనంగా చాటుకున్నారు. కే జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి స్వయంగా కార్యకర్తలకు, ప్రజలకు పండ్లు పంచుతూ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్




**ఎన్ టి ఆర్ జిల్లా, నివాస్ న్యూస్ మైలవరం,**

మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామంలో కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రంలో శనివారం నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ శివలింగ ప్రతిష్ట, నాగప్రతిష్ట, విష్ణుమూర్తి, లక్ష్మీదేవి కల్యాణం, శాంతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వామి వారిని దర్శించుకున్నారు. తెలుగుదేశం నాయకులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, వాసు సోదరులను పలుకరించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దెల రవి కి ఉత్తమ లెక్చరర్ అవార్డు. విధుల పట్ల అంకితభవం, క్రమశిక్షణ

**నివాస్ న్యూస్ భద్రాద్రి**



మైనార్టీ గురుకుల సొసైటీ అందిస్తున్న జాతీయ విద్య దినోత్సవం 2025 వేడుకల సందర్భంగా స్థానిక భద్రాచలం మైనారిటీ గురుకులంలో కామర్స్ లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రముఖ విద్యావేత్త , అంబేడ్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డ్ గ్రహీత సిద్దెల రవి కి 2025 ఉత్తమ లెక్చరర్ (బెస్ట్ లెక్చరర్) అవార్డు రావడం జరిగింది. విధుల పట్ల అంకితభవం, చక్కని క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ, విద్యార్థులతో మమేకమై సరళమైన మార్గంలో పాఠాలు బోధిస్తూ, విధులలో చేరిన నాటి నుండి వంద శాతం ఉత్తీర్ణత అందించడంతో పాటు, తల్లిదండ్రులతో స్నేహ సంబంధం పెంచుకుంటు ప్రతి సంవత్సరం కొత్తగా విద్యార్థులను అడ్మిషన్ చేయించడంలో కీలక పాత్ర పోషించి, అన్ని విషయాల్లో సొసైటీ సెక్రటరీ మరియు అధికారుల ఆదేశాలకు అనుగుణంగా తాను పనిచేస్తున్న కాలేజీకి, మంచిపేరు ,గుర్తింపు రావడంలో చేసిన కృషికి గాను, తెలంగాణ మైనార్టీ గురుకుల సొసైటీ సెక్రటరీ ఆదేశాల మేరకు 2025 మైనారిటీ డే మరియు 2025 జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా బెస్ట్ లెక్చరర్ అవార్డు రావడం జరిగింది. భద్రాచలం మైనారిటీ గురుకులంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే, తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా మైనారిటీ పెద్దలు, ప్రిన్సిపాల్ రాజ సమ్మయ్య , తల్లిదండ్రుల సమక్షంలో సిద్దెల రవి కి ఈ అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు మునాఫ్, సెక్రటరీ జానీ, అబ్దుల్ రహమాన్, వజీర్, బాబా అబ్దుల్లా, భాజీ, మహమూద్, దావూద్, గౌస్ పాషా, రఫీ, హుస్సేన్, తల్లిదండ్రులు , లెక్చరర్స్ , టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సిద్దెల రవి కి శుభాకాంక్షలు తెలిపారు. తమ సేవలను గుర్తించి, ఈ అవార్డు అందించిన సెక్రటరీ షఫీ ఉల్లా, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవ రావు, ప్రాంతీయ స్థాయి పర్యవేక్షకులు (ఆర్ ఎల్ సి) ఏం జే అరుణ కుమారి, ప్రిన్సిపాల్ రాజ సమ్మయ్య లకు సిద్దెల రవి తన వినమ్ర కృతజ్ఞతలు తెలిపారు.

# కొల్లూరు సర్వీస్ రోడ్డు సమస్యను పరిష్కరించాలి

**-నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**



**పటాన్ చెరు: నవంబర్ 15 ( నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సిట్ నెంబర్ 2 వద్దగల సర్వీస్ రోడ్డు సమస్యను పరిష్కరించాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది. నిరంతరం లక్షలాది మంది ఉద్యోగులు ప్రజలు ఈ రోడ్డుగుండా ప్రయాణిస్తారని అక్కడ సర్వీస్ రోడ్డు, రైల్వేఒవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ మార్గంగుండా ప్రయాణించే సమయంలో రద్దీ ఎక్కువగా ఉన్నాఏదైన కారణంచేత వాహనాలు చెడిపోయిన పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పంధించి సర్వీస్ రోడ్డు పనులను పూర్తిచేయించాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.

# మావోయిస్టు పార్టీ కీలక నేత ఆజాద్ అలియాస్ గోపన్న లొంగుబాటు?



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 15**

మావోయిస్టు పార్టీకి సంబంధించి మరో భారీ లొంగుబాటు చోటు చేసుకుంది, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అలియాస్ గోపన్న, నేతృత్వంలో భారీగా క్యాడర్ లొంగిపోయే అవకాశం కనిపిస్తుంది మావోయిస్టు పార్టీకి చెందిన మరో ఇద్దరు కీలక నేతలు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోనున్నట్టు తెలుస్తున్నది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు జిల్లా మోద్దుల గూడెం గ్రామానికి చెందిన డివిజన్ కమిటీ కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్,అలియాస్ గోపన్న,తోపాటు డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్ లొంగి పోనున్నట్టు సమాచారం. వీరితో దాదా పు 90% అగ్రనాయకత్వం జనజీవన స్రవంతిలోకి వచ్చినట్టేనని భావిస్తున్నారు.

# తిరువూరు మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ షాప్స్ అక్రమాలు

**అధికారులను మోసం చేసి కాంప్లెక్స్ షాపులను అనుభవిస్తున్న!**

**అక్రమ దారులపై చర్యలు తీసుకోండి!**

**పాత లీజులు క్యాన్సిల్ చేసి కొత్తవారికి అవకాశాలు కల్పించాలి!**

**ప్రతిపక్ష – ప్రజాపక్ష నేత – మెహర్ బాబా!**




నివాస్ న్యూస్:నవంబర్.16 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా గత కొంతకాలం నుండి తిరువూరు మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ షాపులు ఎవరి అండర్ లో ఉన్నాయో ? అద్దెలు ఎంతో?ఏమవుతున్నాయో?తెలియని పరిస్థితుల్లో! సమాచార హక్కు చట్టంలో సమాచారము అడుగ్గా. ఆ బుక్ లో ఉన్న సమాచారాన్ని మాత్రమే ఇచ్చిన అధికారి. ఆ షాపులపై వివరాలు ప్రజాపక్షనేత మెహర్ బాబా సేకరించగా ఆ షాపులు అధికారుల రికమండేషన్లతో తీసుకొని తీసుకున్నవారు మరొకరికి అద్దెలకి ఇచ్చుకుంటూ అడ్వాన్సులు కూడా భారీ ఎత్తున తీసుకున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. తక్షణమే మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ షాపులకు అడ్వాన్సులు చెల్లించింది ఎవరు ? ఇప్పుడు ఉంటుంది ఎవరు ? అసలు ఏ.ఏ. పర్పస్ల మీద తీసుకున్నారు. ఎవరైతే తీసుకున్నారు వారి షాపులో ఉండే విధంగా చర్యలు తీసుకొని అక్రమంగా అడ్వాన్సులు అద్దెలు తీసుకుంటున్న ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని కొత్తవారికి అవకాశాలు కల్పించే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత మెహర్ బాబా కోరారు.


# విశాఖ వేదికగా ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందాలు




**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 15**

400 MOUల ద్వారా రూ.11,91,972 కోట్ల పెట్టుబడులు 13,32,445 ఉద్యోగ అవకాశాలు సీఎం సమక్షంలో 41 ఎంవోయూలు రూ.3.50లక్షలకోట్ల పెట్టుబడులు, 4.16లక్షల ఉద్యోగాలు మంత్రుల సమక్షంలో 324 ఎంవోయూలు రూ.8,41,786 కోట్ల పెట్టుబడులు

# బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 202 స్థానాల్లో ఎన్డీఏ ఘనవిజయం.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15**

మహాగట్ బంధన్ 34 స్థానాల్లో ఎంఐఎం 5 స్థానాల్లో ఇతరులు 2 స్థానాల్లో విజయం

# రాష్ట్రంలో మత్స్య సంపద కృషి

## ఈ సంవత్సరం 26 వేల చెరువుల్లో 84 కోట్ల చేప పిల్లలు , 10 కోట్ల రొయ్య పిల్లలు పంపిణీ



నివాస్ న్యూస్ ప్రతినిధి

హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువులో 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లల విడుదల చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా ఉండేలా చెరువుల వద్ద సైన్ బోర్డు ల ఏర్పాటు హుస్నాబాద్ పశువైద్య శాల ఆధునీకరణ , చేపల మార్కెట్ , స్టోరేజ్ సెంటర్ ,పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తాం హుస్నాబాద్ టూరిజం గా అభివృద్ధి చేసి మత్స్య సంపద ద్వారా ఆర్థిక వృద్ధి సాధించేలా చర్యలు చేపల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి హుస్నాబాద్ లో మత్స్య సంపద మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఎల్లమ్మ చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ లు వెల్లడించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లలు విడుదల చేశారు.ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా 253 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.నియోజకవర్గం మొత్తం 165 చెరువులకు గాను 38 లక్షల 92 వేల ఉచిత చేప పిల్లలు విడుదల చేయనున్నారు.ఈ పథకం వల్ల నియోజకవర్గంలో 4,144 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసి,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య శాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు 3 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ అందించడం జరిగింది. అంతేకాకుండా ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణిస్తే వారికి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చి 5లక్షల రూపాయలు బీమా కల్పిస్తూ వారికి కుటుంబానికి భరోసా కల్పిస్తుంది.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనాన్ని నిర్మించి అధునాతన వెటర్నరీ హాస్పిటల్ నిర్మించాలని, అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న మోడర్న్ చేపల మార్కెట్ ను పూర్తి చేయాలని ,వెటర్నరీ డాక్టర్ పోస్టు మంజూరు చేయాలని,గోపాల మిత్ర సమస్యలు పరిష్కరించాలని మత్స్య పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి స్పందించి హుస్నాబాద్ పశువైద్య శాల ఆధునీకరణ , చేపల మార్కెట్ , స్టోరేజ్ సెంటర్ ,పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. గురుకులాల్లో మటన్ ,చికెన్ లాగా చేపలు కూడా మెనూ ఉండాలని ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి లేవనెత్తిన అంశాలు గురుకులాల్లో మెనూ లో చేపలు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 3 లక్షల చేప పిల్లలు వేయగా ఇంకో 60 వేల చేప పిల్లలు , రొయ్యలు వేయాలని కోరారు. హుస్నాబాద్ టూరిజం అభివృద్ధి చేస్తున్నామని ఇక్కడికి వచ్చే వారు చేపలు కొనేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

ఎప్పుడూ నియోజకవర్గం గురించి ఆలోచించే వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.మత్స్య శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 123 కోట్లు కేటాయించారనీ దానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ బడ్జెట్ లో 84 కోట్ల చేపపిల్లలు 10 కోట్ల రొయ్య పిల్లలు రాష్ట్రంలో ఉన్న 26వేల నీటి వనరుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందనీ వెల్లడించారు.

గతంలో చేపపిల్లల పంపిణీలో విషయంలో అవకతవకలు జరిగాయని ఈసారి ఏ చేప దాని సైజు ,అవి ఎన్ని చేప పిల్లలు అని తెలిపేలా పారదర్శత కోసం చెరువుల వద్ద సైన్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మత్స్య సంపద పై రాష్ట్రంలో 5 లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.చేపల ఉత్పత్తి కేంద్రాలు పెంచి గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ,అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గుర్తించిన మత్స్యకారులకు కోటి40 లక్షలతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చామనీ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.చేపల పంపిణీ లో అవినీతికి తావులేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మార్గదర్శకత్వంలో పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ వెల్లడించారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్ ,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మత్స్య సహకార సంఘం నాయకులు, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు

# కాకి చేసిన పనికి కాలిబూడిదైన నాలుగు ఇళ్లు. విజయనగరం జిల్లాలో అగ్ని ప్రమాదం

### కార్తిక దీపాన్ని ఎత్తుకొచ్చి ఓ ఇంటిపై పడేసిన కాకి
### తాటాకు ఇల్లు కావడంతో ఎగసిపడ్డ మంటలు
### పక్కనే ఉన్న మరో మూడు ఇళ్లు కూడా దగ్ధం

విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 15



ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లాలో శుక్రవారం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగు తాటాకు ఇళ్లు కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదానికి కారణం ఓ కాకి చేసిన పనేనని స్థానికులు చెబుతున్నారు. కార్తిక మాసం నేపథ్యంలో గరివిడి మండలం కోనూరులో ఓ కుటుంబం తమ ఇంటి డాబాపై దీపాలను వెలిగించింది. అయితే ఓ కాకి ఇందులో ఓ దీపాన్ని ఎత్తుకెళ్లి సమీపంలోని ఓ ఇంటిపై పడేసింది. ఆ ఇంటి పైకప్పు తాటాకులతో ఉండడం వల్ల నిప్పంటుకుని మంటలు ఎగసిపడ్డాయి. స్థానికులు అప్రమత్తమై మంటలు ఆర్పేందుకు ప్రయత్నించేలోపే చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు మంటలు విస్తరించాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో మంటలను అదుపుచేశారు. ఆలోపే నాలుగు తాటాకు ఇళ్లు కాలిబూడిదయ్యాయి. ఇందులో ఓ ఇల్లు కౌలు రైతు నంబూరి గోపిది. ఇటీవలే ఆయన పెట్టుబడి కోసం రూ.లక్ష అప్పు చేసి తెచ్చాడు. ఇంట్లో దాచిన ఆ సొమ్ముతో పాటు ఇంట్లోని అర తులం బంగారం కూడా ఈ మంటలకు బూడిదైందని వాపోయాడు. కాగా, తహసీల్దారు సీహెచ్ బంగార్రాజు ఘటనాస్థలాన్ని పరిశీలించి, సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా చూస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# విశాఖ పార్టీ కార్యాలయంలో మంత్రి లోకేష్ 73వ రోజు ప్రజాదర్బార్

### వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరణ
### అండగా ఉంటామని బాధితులకు భరోసా

విశాఖ జిల్లా నివాస్ న్యూస్



నవంబర్ 15 విశాఖపట్నం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 73వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించారు. నకిలీ పత్రాలతో కొంతమంది వ్యక్తులు తమ 5.64 ఎకరాల వ్యవసాయ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చినపడిపిల్లి గ్రామానికి చెందిన బంగారి శ్రీనివాసరావు మంత్రి లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీలో ఉద్యోగ అవకాశం కల్పించి తమకు అండగా నిలవాలని 'నీ తోడు సొసైటీ ఫర్ ట్రాన్స్ జండర్ పర్సన్స్' ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు వైద్యసాయం అందించి ఆదుకోవాలని నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన కొప్పాల సుధాకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం మర్రిపాలెంలోని తమ 3.10 ఎకరాల వ్యవసాయ భూమిని తప్పుడు పత్రాలతో మంచాల నాగేశ్వరరావు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని విశాఖకు చెందిన ఎన్.నరసింహస్వామి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి సమస్యలను పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15

హైదరాబాద్‌తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురైంది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుంటే.. ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ కనిపిస్తోంది. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులు.. బి డి జి స్లాట్ అనే బెట్టింగ్ సైట్ తెరుచుకుంటోంది. ఈ విషయంపై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా 25 యేళ్ల మైథిలీ ఠాకూర్



డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ నవంబర్15

ఆధ్యాత్మిక, జానపద గీతాలను ఆలపిస్తూ మైథిలీ ఠాకూర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించారు. బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా నిలిచారు. మైథిలీ ఠాకూర్ అలీనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ (BJP) అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఆమె ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఆమెకు 1.1 కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇక ఫేస్‌బుక్‌లో అయితే 1.4 కోట్ల మంది ఆమెను అనుసరిస్తున్నారు.

# సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఏలేశ్వరం, గొల్లప్రోలుకూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక లారీ వర్కర్స్ కార్యాలయం వద్ద ఆయన ఈ నెల 20న చలో కలెక్టరేట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మాణరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు నిలుపుదల చేస్తూ 1214 మెమోను తీసుకొచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, కార్మికులకు న్యాయం చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.

# కాకి చేసిన పనికి కాలిబూడిదైన నాలుగు ఇళ్లు విజయనగరం జిల్లాలో అగ్ని ప్రమాదం

### కార్తిక దీపాన్ని ఎత్తుకొచ్చి ఓ ఇంటిపై పడేసిన కాకి
### తాటాకు ఇల్లు కావడంతో ఎగసిపడ్డ మంటలు
### పక్కనే ఉన్న మరో మూడు ఇళ్లు కూడా దగ్ధం



విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 15

ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లాలో శుక్రవారం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగు తాటాకు ఇళ్లు కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదానికి కారణం ఓ కాకి చేసిన పనేనని స్థానికులు చెబుతున్నారు. కార్తిక మాసం నేపథ్యంలో గరివిడి మండలం కోనూరులో ఓ కుటుంబం తమ ఇంటి డాబాపై దీపాలను వెలిగించింది. అయితే ఓ కాకి ఇందులో ఓ దీపాన్ని ఎత్తుకెళ్లి సమీపంలోని ఓ ఇంటిపై పడేసింది. ఆ ఇంటి పైకప్పు తాటాకులతో ఉండడం వల్ల నిప్పంటుకుని మంటలు ఎగసిపడ్డాయి. స్థానికులు అప్రమత్తమై మంటలు ఆర్పేందుకు ప్రయత్నించేలోపే చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు మంటలు విస్తరించాయి.స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో మంటలను అదుపుచేశారు. ఆలోపే నాలుగు తాటాకు ఇళ్లు కాలిబూడిదయ్యాయి. ఇందులో ఓ ఇల్లు కౌలు రైతు నంబూరి గోపిది. ఇటీవలే ఆయన పెట్టుబడి కోసం రూ.లక్ష అప్పు చేసి తెచ్చాడు. ఇంట్లో దాచిన ఆ సొమ్ముతో పాటు ఇంట్లోని అర తులం బంగారం కూడా ఈ మంటలకు బూడిదైందని వాపోయాడు. కాగా, తహసీల్దారు సీహెచ్ బంగార్రాజు ఘటనాస్థలాన్ని పరిశీలించి, సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా చూస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# శనివారంరోజు గోవిందరావుపేట ఫంక్షన్ హాల్ లో యూత్ కాంగ్రెస్ నాయకుడు చందు వివాహ మహోత్సవం లో పాల్గొన్న తాడ్వాయి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి సతీష్ కుమార్



ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 15

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ నేతృత్వంలో, తాడ్వాయి మండలం అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ నాయకత్వంలోలి. యూత్ నాయకుడు కోడి సతీష్ కుమార్, అర్రెం వెంకటేష్, మంత్రి వర్యులు వ్యక్తిగత సహాయకులు ముక్తి శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చందు వివాహం లో పాల్గొని ఆశీర్వదించారు.

# కర్మ హిట్స్ బ్యాక్ - కవిత చెప్పింది అందరికీ వర్తిస్తుంది !




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15

కర్మ హిట్స్ బ్యాక్ అని జూబ్లిహిల్స్ ఉపఎన్నికల తర్వాత కవిత ట్వీట్ పెట్టారు. నిజానికి ఆమె ఆ ట్వీట్ లో ఇంకేమీ పెట్టలేదు. కానీ అందరూ ఎవరికి కావాల్సిన అర్థం వారు తీసుకున్నారు. ప్రధానంగా కేటీఆర్ ను టార్గెట్ చేశారని ఎక్కువ మంది భావిస్తున్నారు.అందులో నిజం ఉంది. ఆమె టార్గెట్ ఇప్పటికి తనకు అన్యాయం చేసిన కీటీఆర్, హరీష్‌ల మీదనే ఉంది. అందుకే అలా ట్వీట్ చేశారని అనుకోవచ్చు. కేటీఆర్, హరీష్ రావులకు మరిన్ని ఎదురు దెబ్బలు తగిలేలా. తన వంతు పాత్ర పోషించాల్సి వస్తే కవిత అలాంటి అవకాశాలను వదిలి పెట్టే చాన్స్ లేదు.

గతంలో ఎమ్మెల్యేలు చనిపోతే వదిలి పెట్టని బీఆర్ఎస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఓ సంప్రదాయం ఉండేది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరైనా చనిపోతే.. వారి కుటుంబసభ్యులకే అవకాశం కల్పిస్తూ పోటీ చేయకపోవడం అనే సంప్రదాయాన్ని పాటించేవారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ దాన్ని పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమం మూమెంట్.. అధికార పార్టీగా ఎన్నికలు ఎలా గెలవాలో తెలిసిన కేసీఆర్.. ఎవరు చనిపోయినా వదిలి పెట్టలేదు. కాంగ్రెస్ నుంచి పాలేరు, ఖేడ్ ఎమ్మెల్యేలు చనిపోతే అభ్యర్థుల్ని నిలబెట్టి భారీ విజయాలు సాధించారు. కానీ ఆ తర్వాత బీఆర్ఎస్‌కు గడ్డు పరిస్థితి ఎదురవుతూ వచ్చింది.

ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు మృతి - రెండు చోట్లా ఓడిన బీఆర్ఎస్

బీఆర్ఎస్ పార్టీ మార్చేసిన సంప్రదాయం కారణంగా ఇప్పటి వరకూ రెండు సీట్లను కోల్పోయింది. ఎన్నికలు జరిగిన కొద్ది రోజులకే..కంటోన్మెంట్ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఆ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాలేదు. జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే చనిపోయారు. ఆ ఎన్నికలో బీజేపీ చేతులెత్తేయడంతో డిపాజిట్ వచ్చింది కానీ సీటు పోయింది. గతంలో చనిపోయిన వారి కుటుంబసభ్యులకే అవకాశం ఇచ్చినట్లయితే ..కాంగ్రెస్ కాస్త నైతికంగా వ్యవహరించి ఉండేది కానీ.. అలా చేయలేదు. కర్మ హిట్స్ బ్యాక్ అంటే ఇదే.

అందరికీ వర్తిస్తుంది !

అంతా బాగున్నప్పుడు ఇక మాకు తిరుగులేదు అనుకుంటే.. రేపు పరిస్థితులు తిరగబడినప్పుడు మరింత ఘోరంగా మారుతుంది. అది ఇప్పుడు బీఆర్ఎస్ అనుభవిస్తోంది. ఆ పార్టీని నడుపుతున్న నేతలు అనుభవిస్తున్నారు. కానీ ఇంతే అహంకారంతో వ్యవహరిస్తే రేపు కాంగ్రెస్ పార్టీకి.. మరొకిరికి కూడా వర్తిస్తుంది. ఎందుకంటే.. కర్మ ఎవర్నీ వదిలి పెట్టదు. ఎవరికి చెల్లించాల్సింది వారికి చెల్లిస్తుంది. టైం రావాలి అంతే.

# ఈనెల 17నుంచి 26 వరకు పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 15**

గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 26వ తేదీ వరకు పాఠశాలల్లో మరో విడత ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించాలని ఆ శాఖ డైరక్టర్ శివప్రసాద్ బుధవారం కలెక్టర్లకు లేఖ రాశారు. రాష్ట్రంలో సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు తర్వాత నాలుగేళ్లుగా మారు మూల ప్రాంతాల్లోనూ ఆధార్ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆధార్ జారీ సంస్థ గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో 15.46 లక్షల మంది పిల్లలు తమ ఆధార్ బయోమెట్రిక్ ఆప్డేట్ చేసుకోవాల్సి ఉంది.


# టీటీడీ మాజీ ఏ వి ఎస్ ఓసతీష్ కుమార్ హత్యపై ఎఫ్ఐఆర్ నమోదు



**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 15**

పరకామణి కేసులో ప్రత్యర్థులు హత్య చేశారని ఫిర్యాదు.. సతీష్ సోదరుడు హరి ఫిర్యాదు మేరకు కేసు. గుత్తి రైల్వే పీఎస్?లో బి.ఎన్.ఎస్ సెక్షన్ 103(1) కింద కేసు నమోదు.. సంచలనంగా మారిన సతీష్ కుమార్ హత్య కేసు. సతీష్ కుమార్ ప్రయాణించిన రైలు కోచ్ లోని ప్రయాణికుల వివరాలపై ఆరా తీస్తున్న పోలీసులు. నిన్న రాత్రి అనంతపురంలో సమీక్ష చేసిన సీఐడీ ఏడీజీ.

# తెలంగాణలో మళ్లీ ఎన్నికలు ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15**

హైకోర్టుతెలంగాణలో మళ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. లోకల్ బాడీ ఎన్నికలపై ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 24వ తేదీ లోపు లోకల్ బాడీ ఎన్నికలపై తేల్చాలని సూచించింది.బి మేం రిజర్వేషన్ల మీదే అభ్యంతరం చెప్పాం కానీ ఎన్నికల నిర్వహణఫై కాదని హైకోర్టు పేర్కొంది. బీసీ రిజర్వేషన్లపై వివాదం లేనిచోట ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్ఈసీ పేర్కొనడంతో.. ఎస్ఈసీ తీరుపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విభజించి ఎన్నికలు నిర్వహించడం సరికాదని హైకోర్టు సూచించింది. నవంబర్ 24వ తేదీలోపు ఎన్నికల తేదీలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. గ,తంలో బీసీ రిజర్వేషన్ల వలన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నిలిచిపోయింది. ఎస్ఈసీ ఎన్నికల షెడ్యూల్ విడదల చేయడంతోపాటు ఎన్నికల నోటిఫికేషన్ సైతం జారీ చేసింది. అయితే, బీసీ రిజర్వేషన్లపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులు జోక్యంతో ఎన్నికలు నిలిచిపోయాయి. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేసిన విషయం తెలిసిందే. అయితే, అత్యున్నత న్యాయస్థానం స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరిస్తూ డిస్మిస్ చేసింది. హైకోర్టులో ఈ అంశం పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని తేల్చి చెప్పింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. తాజాగా.. హైకోర్టులో ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. 24వ తేదీలోపు ఎన్నికల తేదీలు ప్రకటించాలని సూచించింది.

# మరో సారీ మానవత్వం చాటుకున్న ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు!



**భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 15**

తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గొప్ప మానవత్వాన్ని చాటుకు న్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తికి సకాలంలో వైద్యం అందేలా చొరవ తీసుకొని నిండు ప్రాణాన్ని కాపాడారు. స్థానికుల వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం శివారులో గల పెట్రోల్ పంపు దగ్గర శనివారం సాయంత్రం ప్రధాన రహదారిపై బైక్ ను టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే ప్రమాద సమయంలో మంథని నియోజకవర్గం లోని కాటారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని అటుగా వెళ్తున్న మంత్రి శ్రీధర్ బాబు తన కాన్వాయ్ ను వెంటనే ఆపారు. క్షతగాత్రులను కలిసి మనోధైర్యం చెప్పారు. అదేవిధంగా వెంటనే ఆస్పత్రికి తరలించాలని సూచించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో మంత్రి శ్రీధర్ బాబుకు ఉన్న మానవత్వ స్ఫూర్తిని స్థానికులు కొనియాడారు.

# తెలంగాణలో మరో రెండు స్థానాలకు ఉప ఎన్నికలు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ మంచిజోష్ మీద ఉంది. అయితే తెలంగాణలో మరో రెండు అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికలను ఎదురుకునేం దుకు కాంగ్రెస్ కాబోతుందని తెలుస్తుంది,బీఆర్ఎస్, నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్,కడియం శ్రీహరి, లపై త్వరలో స్పీకర్ వేటు వేసే అవకాశం ఉంది, స్పీకర్ నిర్ణయం తీసుకునే లోపు ఇద్దరితో రాజీనామా చేయించాలనే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తుంది దీంతో ఈ రెండు నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు అనివార్యం కావచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది.పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన పలువురిపై స్పీకర్ కార్యాలయంలో విచారణ జరుగుతోంది. ఈ విచారణ లో దానం నాగేందర్, కడియం శ్రీహరిల వ్యవహారం కీలక ఘట్టానికి చేరుకుంది. దానం నాగేం దర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉ ంటూనే లోక్ సభ ఎన్నికల్లో ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. ఈ చర్య ద్వారా ఆయన పార్టీ మారినట్లు స్పష్టంగా రుజువైంది. ఇక కడియం శ్రీహరి సైతం పార్టీ మారినట్లు బహిరం గంగా అంగీకరించారు. దీంతో వీరిపై స్పీకర్ వేటు వేసే అవకాశం ఉందని, తద్వారా వచ్చే ఉప ఎన్నికలో వీరికే టికెట్ ఇచ్చి గెలిపించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని 24 వేలకు పైగా మెజార్టీతో గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ, ఈ రెండు స్థానాల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపుపై అత్యంత ధీమాతో ఉంది. రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో పాటుగా ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఉండటం తమకు అదనపు బలంగా మారుతుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. గతంలో స్పీకర్లు ఫిరాయింపు కేసులను సాగదీసినప్పటికీ, ప్రస్తుతం రాజ్యాంగబద్ధంగా స్పీకర్లు వేగంగా నిర్ణయం తీసుకునే వాతావరణం ఏర్పడింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఫిర్యాదులపై స్పీకర్ చర్యలు తీసుకోవడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

# అరకొర వేతనాలతో అవస్థలు

కాకినాడ ప్రతినిధినిత్యం వేలాది మంది పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు వైద్య సేవలు పొందుతున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్)లో సెక్యూరిటీ సిబ్బంది అరకొర వేతనాలతో అవస్థలు పడుతున్నారు. కొత్త కాంట్రాక్టు సంస్థ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో సిబ్బందికి చుక్కలు కనిపిస్తున్నాయి. అరకొర వేతనాలను మాత్రమే ఇస్తూ ప్రభుత్వ జిఒలను అపహాస్యం చేస్తున్నారు. అవి కూడా సకాలంలో చెల్లించని పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రి అవసరాలకు తగ్గ సిబ్బందిని ఏర్పాటు చేయకుండా కుదించి విధులను కేటాయిస్తున్నారు. దీంతో జిజిహెచ్ ఆవరణలో ఇటీవల చోరీలు జోరుగా సాగుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వారిపై వెల్లువెత్తుతున్నాయి.కాకినాడ జిజిహెచ్‌కు వివిధ ప్రాంతాల నుంచి రోజుకి 2500 నుంచి 3 వేల మంది వరకు రోగులు వస్తుంటారు. మూడు షిఫ్టుల్లో రోజుకి 10 గంటలకు పైనే నిలుచుని ఆరుబయటే ఎండా, వానను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నా తమకు కొత్త కాంట్రాక్టు సంస్థ అన్యాయం చేస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాల్లో కోతలు విధిస్తూ తమ కష్టాన్ని మింగేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. దీనిపై అనేకసార్లు అధికారులకు, కాంట్రాక్ట్ సంస్థకు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవడం దని విమర్శిస్తున్నారు.

# తెలియదు సంబంధం లేదు

## పరకామణి కేసులో టీటీడీ అధికారుల సమాధానాలు విచారణకు హాజరైన జేఈవో, ఎఫ్అండ్‌సీఏవో, మాజీ వీజీవో




**తిరుమల నివాస్ న్యూస్**

నవంబర్ 15 తిరుమల పరకామణి చోరీ కేసులో శుక్రవారం పలువురు టీటీడీ అధికారులను డీజీ రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలోని సీఐడీ బృందం విచారించింది. తిరుపతి పద్మావతి అతిథిగృహంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఆర్థిక సలహాదారు, ముఖ్య గణాంకాధికారి అయిన బాలాజీ, అప్పటి వీజీవో బాలిరెడ్డి, అప్పటి తిరుమల సీఐ చంద్రశేఖర్‌ను విచారించారు. అలాగే ఈ కేసులో నిందితుడు రవికుమార్‌ను పట్టుకున్న రోజు (2023 ఏప్రిల్ 29న) విధుల్లో ఉన్న ఐదుగురు పరకామణి సిబ్బందిని, పెద్దజీయర్ మఠంలోని ముగ్గురు స్వాములతో కలిపి మొత్తం 12 మందిని అధికారులు విచారించారు. విశ్వసనీయ వర్గాలు తెలిపిన మేరకు.. తొలుత జేఈవో వీరబ్రహ్మంతో జరిగిన విచారణలో 'పరకామణి లెక్కింపునకు ప్రైవేట్ మఠాలైన పెద్ద జియ్యర్, చిన్న జియ్యర్ మఠం ఉద్యోగులను ఎలా అనుమతించారు? రవికుమార్ ఆస్తులను స్వాధీనం చేసుకునే అంశాన్ని పాలకమండలి సమావేశంలో ఎవరు పెట్టమన్నారు? టేబుల్ అజెండా పెట్టడానికి టీటీడీలో ఉండే నిబంధనలేంటి?' అని ప్రశ్నించినట్టు తెలిసింది. ఈ వివాదంలో తనకు ఎలాంటి సంబంధం లేదని, తాను తిరుపతి పరిపాలన భవనంలో ఉ ంటానని, అజెండాను ప్రొసీజర్ ప్రకారం సిద్ధం చేస్తారని ఆయన చెప్పినట్టు తెలిసింది. ఇక బాలిరెడ్డిని విచారిస్తూ 'మీ సబ్‌ఆర్డినేట్, అప్పటి ఏవీఎస్వో సతీశ్ కుమార్ ఫిర్యాదు ఇచ్చిన తర్వాత రవికుమార్‌ను విచారించారా? రాజీ విషయంలో అప్పటి సీవీఎస్వో పాత్ర ఉందా? టీటీడీకి డిప్యుటేషన్‌పై వచ్చేందుకు ఎవరు సపోర్ట్ చేశారు?" అని ప్రశ్నలు వేసినట్టు తెలిసింది. తనకు తెలియదని ఎక్కువ ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తుడటంతో... కొండపై కీలక స్థానంలో ఉండి, తెలియదంటే ఎలా అంటూ, మళ్లీ పిలిచినప్పుడు రావాలని విచారణాధికారి చెప్పినట్టు సమాచారం. పరకామణి కేసు ఫిర్యాదుదారుడు, మాజీ ఏవీఎస్వో సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందడంతో సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యనార్ శుక్రవారం సాయంత్రం హుటాహుటిన అనంతపురం బయలుదేరి వెళ్లారు.

# ఐ బోమ్మ కు బోమ్మ పడింది

## ఐబొమ్మ అడ్మిన్కు బొమ్మ చూపించిన భార్య. పెళ్లానికి చుక్కలు చూపిద్దామంటే పక్కా స్కెచ్తో అతడి జీవితాన్నే క్లోజ్ చేసేసిందిగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 15**

అలియాస్ ఐబొమ్మ రాజును అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. భార్యతో విడాకులు తీసుకుని కరేబియన్ దీవుల్లోని సెయింట్ కీట్స్ కేంద్రంగా ఈ వ్యవహారం సాగిస్తున్న అతను.. సినిమా ఇండస్ట్రీకి నిద్రలేకుండా చేశాడు. ఏకంగా మూడు వేల కోట్ల నష్టం కలిగించాడని అంచనా. కాగా ఓ సందర్భంలో పోలీసులకే సవాల్ విసిరాడు. నన్ను పట్టుకోలేరని డైలాగ్లు వేశాడు.. కానీ ఇండియాకు వచ్చి అడ్డంగా దొరికిపోయాడు. భార్య నుంచి విడాకులు కోరుతూ ఇండియాకు వచ్చిన ఐబొమ్మ అడ్మిన్ను ఆమెనే పట్టించిందని సోషల్ మీడియా టాక్. అతనిపై రివేంజ్ తీసుకునేందుకు పోలీసులకు పక్కా సమాచారం అందించి.. రెడ్ హ్యాండెడ్గా పట్టుకునేలా చేసిందని తెలుస్తోంది. పెళ్లానికి చుక్కలు చూపిద్దామనుకుంటే.. ఆమెనే రివర్స్లో ఐబొమ్మ అడ్మిన్కు బొమ్మ చూపించింది. అతని ఎకౌంట్ నంచి మూడు కోట్లు సీజ్ చేయడంతో పాటు జైలులో ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోంది. మొత్తానికి బిజినెస్తోపాటు జీవితాన్ని క్లోజ్ చేసేసిందని పోస్టులు వస్తున్నాయి.పోలీసులకే వార్నింగ్ ఇచ్చిన ఐ బొమ్మ నిర్వాహకుడు రవి ఫోటో ఇదిగో..

సెప్టెంబర్లో పైరసీ ముఠా అరెస్టో డొంక కదిలింది. పాట్నాలో ప్రధాన నిందితుడు అశ్వనీకుమార్ని అరెస్ట్ చేశారు తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు.

అశ్వనీకుమార్ సహా ఇతర నిందితులు ఇచ్చిన సమాచారంతో.. ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి కూపీలాగారు పోలీసులు. పదేళ్లుగా విచ్చలవిడిగా సాగుతున్న ల పైరసీకి అడ్డుకట్ట వేయాలని కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ పైరసీలో కీలకంగా వ్యవహరించాడు ఐ బొమ్మ నిర్వాహకుడు రవి. ఇదివరకు థియేటర్లకు వెళ్లి షూట్ చేసి అప్లోడ్ చేసిన పైరసీగాళ్లు.. ఐ బొమ్మ యాక్టివ్ కావడంతో సీన్ మారింది. మంచి క్వాలిటీ లను అప్లోడ్ చేస్తోన్న ఐ బొమ్మ... పైరసీ చేసే హ్యాకర్లను కు రూ. లక్ష చొప్పున ఇచ్చాడు రవి. ఇమ్మడి రవి అరెస్టో సంచలనాలు బయటకు వచ్చే అవకాశాలున్నాయి.

రెండేళ్ల క్రితం దమ్ముంటే పట్టుకోవాలంటూ పోలీసులకు వెబ్సైట్ ద్వారానే సవాల్ విసిరాడు నిర్వాహకుడు. అప్పటి నుంచి ఇమ్మడి రవి కోసం గాలిస్తున్నారు. ఇన్నాళ్లూ ఐ బొమ్మ వెనక ఉన్నది ఎవరనేది మిస్టరీగా ఉన్నా.. ఈరోజుతో క్లారిటీ వచ్చింది. ఐ బొమ్మలో.. ఐ ఫర్ ఇమ్మడి అనేది తేలిపోయింది. ఇమ్మడి రవే ఈ పైరసీ కుంభకోణం వెనుక ఉన్నట్లు తెలుస్తోంది. అతడి దగ్గర వందల సంఖ్యలో పైరసీ లు కనిపెట్టారు. ఓటీటీలోకి వచ్చిన ప్రతిదీ ను క్షణాల్లో కాపీ చేసి.. తన వెబ్సైట్లో పెట్టి నిర్మాతలకు కోట్లాది రూపాయల నష్టాన్ని తీసుకొచ్చాడు. దీంతో సినీ నిర్మాతలంతా ఐబొమ్మపై ఫిర్యాదు చేశారు.

మమ్మల్ని ఆపలేరు... మమ్మల్ని వెతకలేరు అంటూ సవాల్ విసిరాడు ఈ ఐబొమ్మ నిర్వాహకుడు. మేము ఒక్క దేశానికి పరిమితం కాదు మాది గ్లోబల్ నెట్వర్క్ అంటూ గతంలో ఐబొమ్మ వెబ్సైట్లోనే పోస్ట్ పెట్టాడు. పోలీసుల చర్యలతో బిగ్ స్టార్ల ఇమేజ్ ప్రమాదంలో పడుతుందన్నాడు. హీరోలు కూడా తమ సైట్కి సబైబ్ అయ్యారని.. ఎవరనేది బయటపెడతామన్నాడు. 5 కోట్ల యూజర్లను ఒకేసారి రివీల్ చేయగలమని హెచ్చరికలు జారీచేశాడు. మమ్మల్ని అడ్డుకోవడం కష్టమే – మమ్మల్ని ఆపడం అసాధ్యం అంటూ గతంలో పోస్ట్ చేశాడు. ఏ హీరోనైనా ఎక్స్పోజ్ చేస్తాం – ఎవరికీ మినహాయింపు లేదంటూ రాసుకొచ్చాడు. భయపడని మనిషి కంటే ప్రమాదకరుడు లేడని వార్నింగ్ ఇచ్చాడు ఐబొమ్మ నిర్వాహకుడు. ఆ పోస్ట్ పెట్టింది ఇమ్మడి రవే అన్న క్లారిటీ వచ్చింది. రవి అరెస్టో సంచలనాలు బయటకు వచ్చే అవకాశాలున్నాయి.

హైదరాబాద్ సీసీఎస్ నుంచి నాంపల్లి కోర్టుకు ఇమ్మడి రవి తరలింపు. ఇమ్మడి రవి నుంచి కీలక సమాచారం సేకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు. ఐ-బొమ్మ వెబ్సైట్స్‌కి కీలకంగా పనిచేసిన ఇమ్మడి రవి. ఇమ్మడి రవి నెట్‌వర్క్‌పై ఆరా తీసిన సీసీఎస్ పోలీసులు. త్వరలో మరికొన్ని అరెస్టులు ఉండే అవకాశం.

# విశాఖలో 30వ సీఐఐ సదస్సుకు హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 15 మంత్రి గొట్టిపాటి, సీఎస్ సమక్షంలో ఎంవోయూలు చేసుకున్న వివిధ కంపెనీలు – ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా నిలపడడమే లక్ష్యం – దేశంలో ఏపీ గ్రీన్ ఎనర్జీకి కేంద్ర బిందువుగా మారనుంది – పునరుత్పాదక విద్యుత్ రంగంలో 48 అవగాహన ఒప్పందాలు జరిగాయి – ఏపీలో రూ.5,22,471 కోట్లతో పునరుత్పాదక ఇంధన రంగం రానుంది – ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ఏపీ రికార్డు స్థాయిలో పెట్టుబడులు – ఈ పెట్టుబడుల ద్వారా యువతకు 2,67,239 ఉపాధి అవకాశాలు – గత సీఎం జగన్ రెడ్డి నిర్వాకంతో పెట్టుబడిదారులు రాష్ట్రం విడిచిపెట్టి వెళ్లారు – జగన్ రెడ్డి పీపీఏలను రద్దు చేసి పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి తరిమేశారు – రాష్ట్రం విడిచిపెట్టి వెళ్లిన పెట్టుబడిదారుల్లో చంద్రబాబు విశ్వాసం నింపారు – చంద్రబాబుపై నమ్మకంతో విదేశీ పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు : మంత్రి గొట్టిపాటి రవికుమార్